# మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

# Scheme for Leadership Development of Minority Women

# అల్పసంఖ్యాక వర్గ మహిళల నేతృత్వ వికాస పథకం

## Background

## నేపథ్యం

భారత దేశంలో మహిళల స్థితి, అందునా వెనుకబడిన వర్గాల మహిళల స్థితి దయనీయంగా ఉంది. ఆడపిల్ల పుట్టడానికి ముందే వివక్షకు గురౌతోంది. పుట్టిన తరువాత కుటుంబంలో ఆహారం, విద్య, వైద్యం వంటి వనరుల కేటాయింపులో వివక్షకు గురౌతోంది. యుక్త వయస్సు వచ్చాక వెంటనే పెళ్లి చేసి పంపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది మహిళలు వంటచేయడం, నీరు తెచ్చుకోవడం, పిల్లలను స్కూలుకి పంపించడం, వ్యవసాయపు పనులు, పశువులను మేపడం, పాలు పిండడం వంటి కనిపించని పనులతో సతమతమౌతూ ఉంటారు. అదే పురుషులైతే  పాలు అమ్మడం, ధాన్యం అమ్మడం వంటి కంటికి కనబడే పనులను చేస్తూ ఉంటారు. అల్పసంఖ్యాక వర్గాల మహిళల పరిస్థితి కూడా దయనీయంగానే ఉంది. వారు కేవలం అల్పసంఖ్యాక వర్గీయులు కాదు. `పక్కకు నెట్టివేయబడ్డ అధిక సంఖ్యాకులు'. కుటుంబాలలో వారికి నిర్ణయాలు తీసుకునే అధికారం ఉండదు. సామాజిక కార్యకలాపాలలో వారు పూర్తి స్థాయిలో పాలుపంచుకొనే పరిస్థితి ఉండదు. సమాజం నుండి వారు ఏ ప్రయోజనాలను పొందరు.

2. మహిళా సాధికారత కేవలం సమానత్వం కోసమే కాదు. దారిద్ర్య నిర్మూలనలో , ఆర్థిక ప్రగతిలో, పౌర సమాజాన్ని పటిష్టపరచడంలో మహిళా సాధికారత యొక్క పాత్ర కీలకమైనది. ఆర్థిక పరిపుష్టి లేని కుటుంబాలలో ఎక్కువగా దెబ్బ తినేది స్త్రీలు, పిల్లలే. వీరికి తోడ్పాటు అవసరం. మహిళల సాధికారత, అందునా మాతృమూర్తుల సాధికారత మరింత ముఖ్యం. ఎందుకంటే తన పిల్లలను సాకి, తీర్చి దిద్దేది తల్లే.

3. భారత దేశంలోని అతి పెద్ద మైనారిటీ వర్గమైన ముస్లిములు, 13 .83 కోట్లమందికి పైగా ప్రజలు అభివృద్ధిపథంలో వెనుకపడిపోయారని, అందులోనూ మహిళలు రెండింతలు ప్రతికూల పరిస్థితిలో ఉన్నారని సాచార్ రిపోర్ట్ (భారత దేశంలో ముస్లిం ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులపైన నియమించిన ఉన్నత స్థాయి కమిటీ) పేర్కొంది. ఇది దృష్టిలో ఉంచుకుని మైనారిటీ వర్గాలలో అట్టడుగున ఉన్న మహిళలకు అభివృద్ధి ఫలాలను చేరవేసే ఉద్దేశ్యంతో మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (డబ్ల్యూ.సి.డి.), 2007 - 08 లో "మైనారిటీ మహిళల జీవిత, జీవనోపాధి మరియు పౌర సాధికారితకై నేతృత్వ వికాసం" అన్న పథకాన్ని రూపొందించింది. ఈ పథకం 2009 - 10 లో మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు బదిలీ చేయబడింది. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ పథకానికి "అల్పసంఖ్యాక వర్గాల మహిళల నేతృత్వ వికాస పథకం' అని నామకరణం చేసింది.

## లబ్ధిదారులు, లబ్ధిదారుల వ్యాపన

4. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సేవలు అందించే అల్పసంఖ్యాక వర్గాలు ముస్లింలు, సిక్కులు, క్రిస్టియన్లు, బౌద్ధ మతస్తులు మరియు జోరాష్ట్రియన్లు (పార్సీలు). వీరిని నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్ యాక్ట్, 1992, సెక్షన్ 2 (సి) కింద అల్పసంఖ్యాక వర్గాలుగా గుర్తించారు. పైన పేర్కొన్న అల్పసంఖ్యాక వర్గాలలోని మహిళలు ఈ పథకం యొక్క లక్ష్యాలు. అయితే వారి ఉన్నతికి వారు చేసే ప్రయత్నాలలో సుహృద్భావం, ఐకమత్యం తీసుకురావడం కొరకు, సమాజంలోని భిన్నత్వాన్ని పోషించేందుకు ఈ పథకం 25 శాతానికి మించకుండా కొద్దిమంది అల్పసంఖ్యాక వర్గాలకు చెందని మహిళలను కూడా ఈ పథకం చేర్చుకుంటుంది. ఈ 25 % లో ఎస్.సి./ఎస్.టి. /ఓ.బి.సి. లకు చెందినవారికి, వైకల్యాలు ఉన్నవారికి మరియు ఇతర వర్గాలవారికి సరైన ప్రాతినిధ్యం ఉండేలా పథకాన్ని అమలుచేసే సంస్థలు జాగ్రత్త తీసుకోవాలి. పంచాయతీ రాజ్ వ్యవస్థలో ఎన్నిక చేయబడిన మహిళా ప్రతినిధులు (ఎలక్టెడ్ విమెన్ రిప్రజెంటేటివ్స్), ఏ వర్గానికి చెందిన వారైనా ఈ పథకంలో ట్రైనీలుగా చేరేలా వారిని ఒప్పించడానికి సంస్థలు ప్రయత్నాలు చెయ్యాలి.

**ఈ పథకం లక్ష్యం**

5. అన్ని స్థాయిలలోని ప్రభుత్వ వ్యవస్థలతోను, బ్యాంకులతోనూ, మధ్యవర్తులతోను వ్యవహరించేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని, సాధనాలను, సంవిధానాలను అందించడం ద్వారా అల్పసంఖ్యాక వర్గ మహిళలు, వారి పొరుగు వర్గాల మహిళలలో ఆత్మవిశ్వాసం కలిగించి, వారికి సాధికారతను చేకూర్చడమే `అల్పసంఖ్యాక వర్గ మహిళల నేతృత్వ వికాసం' పథకం యొక్క లక్ష్యం. రోజువారి పనుల భారంతో బాటు మౌలిక అవసరాలను తీర్చే సౌకర్యాలు, సేవల కొరత, మరియు సామాజిక, ఆర్థిక స్థితిగతులు సాంప్రదాయ కుటుంబాలలోని చాలామంది స్త్రీల జీవితాన్ని కష్టతరం చేస్తున్నాయి. మహిళలు మేలుకుని వారి హక్కుల కోసం పోరాడితేనే వారి సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుంది. వారి ఇళ్ళ, సమాజ పరిధులను దాటి వారి జీవితాలను, వారు జీవించే పరిస్థితులను మెరుగుపరచుకోవడానికి, నాయకత్వ పాత్ర వహించి, వారికి చెందవలసిన అభివృద్ధి ఫలాలను పొంది, సేవలు, సదుపాయాలూ, నైపుణ్యాలు, అవకాశాలు అందుకోవడానికి వ్యక్తిగతంగా కాని, సమైక్యంగా కాని వారి హక్కులకోరకు పోరాడే ధైర్యాన్ని, సాధికారతను అలవరచుకోవాలి. ఇందుకోసం అవసరమైన నేతృత్వ వికాస శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి ఈ పథకం ప్రభుత్వేతర సంస్థలకు ఆర్థిక తోడ్పాటునిస్తుంది.

**నేతృత్వం**

6. ఈ పథకానికి సంబంధించినంత వరకు నాయకత్వం అంటే అల్పసంఖ్యాక వర్గ మహిళలు వారి ఇళ్ళ, సమాజ పరిధులనుండి బయటికి వచ్చి, నాయకత్వ పాత్ర వహించి, వ్యక్తిగతంగా కాని, సమిష్టిగా కాని సేవలను, సదుపాయాలను, అవకాశాలను అందుకోవడంలో వారి హక్కుల కొరకు పోరాడడానికి, వారి జీవితాలను, జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రభుత్వం అందించే అభివృద్ధి ఫలాలలో తమ వంతు భాగాన్ని పొందడానికి అవసరమైన ధైర్యాన్ని అలవరచి, సాధికారతను చేకూర్చడం.

**స్వచ్ఛంద సంస్థలు / ప్రభుత్వేతర సంస్థలు**

7. అల్పసంఖ్యాక వర్గాల మహిళల నాయకత్వ వికసానికై ఉద్దేశించిన ఈ పథకం కింద మహిళలకు అవసరమైన చేయూత, మద్దతు ఇవ్వడం అన్నది క్షేత్ర స్థాయిలో జరగవలసిన పని. ఈ కార్యక్రమాన్ని సానుకూలపరిచే వ్యక్తులు సదా వీరు ప్రయోజనాన్ని చేకూర్చాలనుకున్న వారికి అందుబాటులో ఉండాలి. ఈ పథకాన్ని అమలుచేసే సంస్థ యొక్క సిబ్బంది తరచూ ఆ గ్రామాలకు, ప్రాంతాలకు వెళ్లి ఈ నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా బృందాలకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలి. వారు నేర్చుకున్న సాధనాలు, సంవిధానాలు ఉపయోగించి వారి ప్రయత్నాలు ఫలించేలా చెయ్యడానికి వారికి మార్గదర్శకులు కావాలి. అయితే క్షేత్ర స్థాయిలో ఇంత విస్తృతమైన పని చేపట్టడానికి ఎంతో ప్రేరణ కలిగి అంకిత భావంతో పని చేసే స్థానిక సంస్థలు కావాలి. మహిళల బాధ్యతల దృష్ట్యా వారు అంతగా ఇల్లు కదలడం కుదరదు. కాబట్టి వీరి ఇళ్ళకు దగ్గరలోనే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగల అనుభవం, సిబ్బంది, వనరులు ఉన్న సంస్థలు కావాలి. ఉన్నత విద్యార్హతలు ఉన్న మహిళలకు గుర్తింపు పొందిన ప్రభుత్వ శిక్షణా సంస్థలలో రెసిడెన్షియల్ శిక్షణను ఏర్పాటు చేయగల పూర్వానుభవం మరియు వనరులు ఆ సంస్థలకు ఉండాలి. అందువలన గ్రామీణ ప్రాంతాలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగల వెసులుబాటు, ప్రేరణ, అంకితభావం, సిబ్బంది, వనరులు ఉన్న సంస్థలు, మరియు గుర్తింపు పొందిన ప్రభుత్వ శిక్షణా సంస్థలలో రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించగల సంస్థలు మాత్రమే ఈ పథకంలో పాలుపంచుకోవడానికి అర్హులు.

7.2 ప్రభుత్వేతర సంస్థలు కాక ఈ పథకం కింద ఆర్థిక సహాయాన్ని కోరడానికి అర్హులైన సంస్థలు:

i) సొసైటీస్ రిజిస్ట్రేషన్ చట్టం, 1860 కింద రిజిస్టర్డు కాబడ్డ సంఘం
ii) అప్పుడు అమలులో ఉన్న ఏ చట్టం కిందైనా రిజిస్టర్డు కాబడ్డ పబ్లిక్ ట్రస్టు
iii) కంపెనీ యాక్టు, 1956 , సెక్షన్ 25 కింద లైసెన్సు పొందిన చారిటబుల్ (దాతృత్వ) సంస్థ.
iv) విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యా సంస్థలు.
v) పంచాయితీ రాజ్ సంస్థలు

**పథకం అమలు**

ఈ నాయకత్వ వికాస శిక్షణా పథకాన్ని వివిధ సంస్థ ద్వారా మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమలుచేస్తుంది. ఎంపిక చేయబడ్డ సంస్థలు ఈ కార్యక్రమాన్ని స్వయంగా కానీ, సదరు గ్రామాలలో/ప్రాంతాలలో పనిచేస్తున్న చిన్న సంస్థల ద్వారా కానీ అమలుచేస్తాయి. ఎంపిక చేయబడిన సంస్థ, వివిధ గ్రామాలలో/ప్రాంతాలలో పనిచేయడానికి చిన్న సంస్థల సహాయం తీసుకున్నప్పుడు, సదరు చిన్న సంస్థలు కూడా ఈ పథకం యొక్క 17 & 18 పేరా లలో పేర్కొన్న కనీస అర్హతలు, నియమ నిబంధనలకు సరిపోయేటట్లు ఉండేలా చూడడం ఎంపిక చేసిన సంస్థదే. ఈ కార్యక్రమాన్ని సక్రమంగాను, విజయవంతంగాను అమలుచేసే బాధ్యత ఆ మంత్రిత్వ శాఖ ఒప్పగించిన సంస్థమీదే ఉంటుంది.

**నాయకత్వ వికాస ట్రైనింగ్ మాడ్యూల్స్**

9 . రాజ్యాంగంలోని మరియు వివిధ చట్టాలలోని, మహిళల విద్య, ఉద్యోగ, జీవనోపాధి వంటి వాటికి సంబంధించిన విషయాలను, హక్కులను విధిగా ఈ నాయకత్వ వికాస ట్రైనింగ్ మాడ్యూల్స్ కలిగిఉండాలి. విద్య, వైద్య, శుభ్రత, పోషణ, టీకాలు వేయడం, కుటుంబ నియంత్రణ, వ్యాధి నివారణ, రేషను షాపు, మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, గృహ వసతి, స్వయం ఉపాధి, ఉద్యోగం, నైపుణ్య పెంపు అవకాశాలు, మహిళల పట్ల జరిగే నేరాలు వంటి అంశాలకు సంబంధించి వివిధ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు కలుగచేసే అవకాశాలు, సదుపాయాలూ మరియు సేవలు. పంచాయితీ రాజ్ మరియు నగర పాలికలో మహిళల పాత్ర, మహిళల చట్టపరమైన హక్కులు, సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ.), జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా), కుటుంబాల సర్వేలు, దారిద్ర్యరేఖ దిగువన ఉన్న ప్రజల లిస్టు, కార్యాలయాల నిర్మితి మరియు విధులు, నష్ట పరిహార వేదిక మరియు పద్ధతులు మొదలైన అంశాలు కూడా ఉండాలి. శిక్షణా కార్యక్రమంలోని అంశాలను చిన్న చిన్న దశల వారీగా అందించే విధంగా ఈ ట్రైనింగ్ మద్యూళ్ళను రూపొందించాలి.

9.2 ఈ శిక్షణ ఆసక్తికరంగాను, అర్ధం అయ్యేట్టుగా ఉండడానికి బోధనా పద్ధతిలో దృశ్య, శ్రావణ సాధనాలను, కేస్ స్టడీలను విరివిగా ఉపయోగించాలి. నిర్వహణా సామర్థ్యం, తెలియచేప్పగల నైపుణ్యం, స్వయం వికాసం, భావప్రకటన, సభలో మాట్లాడగలగడం, సంప్రదింపులు, చర్చలు జరపడం, తగవులు తీర్చడం వంటి నాయకత్య లక్షణాలను పెంపొందించడం కూడా ఈ శిక్షణలో భాగం కావాలి. ఈ శిక్షణ ఆసక్తికరంగాను, అర్ధం అయ్యేట్టుగా ఉండడానికి బోధనా పద్ధతిలో దృశ్య, శ్రవణ సాధనాలను, కేస్ స్టడీలను విరివిగా ఉపయోగించాలి. నిర్వహణా సామర్థ్యం, విషయాలను తెలియచెప్పగల నైపుణ్యం, స్వయం వికాసం, భావప్రకటన, సభలో మాట్లాడగలగడం, సంప్రదింపులు, చర్చలు జరపడం, తగవులు తీర్చడం వంటి నాయకత్య లక్షణాలను పెంపొందించడం కూడా ఈ శిక్షణలో భాగం కావాలి. శిక్షణ పొందేవారు క్రియాశీలకంగా పాల్గొనేందుకు శిక్షణా మాడ్యూళ్ళలో చర్చా కార్యక్రమాలను చొప్పించాలి. సాధ్యమైన సందర్భాలలో, బ్యాంకు అధికారులను, ప్రభుత్వ అధికారులను వారి పథకాల గురించి, కార్యక్రమాల గురించి శిక్షణ పొందుతున్న మహిళలకు చెప్పమని ఆహ్వానించాలి.

9.3 అల్పసంఖ్యాక వర్గాల మహిళలలో నాయకత్వ వికాసానికి తగిన శిక్షణా సామగ్రిని తయారు చేసేందుకు, మంత్రిత్వ శాఖ బయట నుండి ఎవరినైనా నిపుణులను/కన్సల్టెంట్/ఏజెన్సీ ని నియమించవచ్చు.

9.4 సాంక్షనింగ్ కమిటీ బయటి నిపుణులు/కన్సల్టెంట్/ఏజన్సీ లు, ఎంపిక చేసిన సంస్థ తయారుచేసిన శిక్షణా మాడ్యూళ్లను ఆమోదించే కమిటీగా కూడా వ్యవహరిస్తుంది. ఈ కమిటీలో ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన పథకాలు/ కార్యక్రమాలు/చొరవలు అమలుచేసే హోమ అఫైర్స్, మహిళా, శిశు అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, శ్రామిక & ఉద్యోగ, ఆరోగ్య & కుటుంబ సంక్షేమ, ఆహార & పౌర సరఫరా మంత్రిత్వ శాఖలు, పాఠశాల విద్య & అక్షరాస్యతా శాఖ మరియు శిక్షణాంశాలకు సంబంధించిన మంత్రిత్వ శాఖల జాయింట్ సెక్రటరీలు ఈ కమిటీ లో సభ్యులుగా ఉంటారు.

## Identification of women for training and selection criterion

**శిక్షణ పొందే మహిళల ఎంపిక మరియు ఎంపిక చేసే ప్రమాణాలు**

**10.** అల్పసంఖ్యాక వర్గ మహిళల నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఎంపిక చేసిన సంస్థ మీదే ఆ పథకం నిర్ణయించిన ప్రమాణాల మేరకు మహిళలను గుర్తించి, ప్రోత్సహించి, ఎంపిక చేసే బాధ్యత ఉంటుంది. సాలీన ఆదాయం గురించి ఏ విధమైన పట్టింపు లేకపోయినప్పటికీ, అన్ని ఆదాయమార్గాలు కలిపి సంవత్సరానికి రెండున్నర లక్షలలోపు ఆదాయం ఉన్న మహిళలు, లేదా అటువంటి తల్లిదండ్రులు/గార్డియన్ ఉన్న మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఈ మహిళలు 18 సం. నుండి 65 సం. వయస్సు న్న వారై ఉండాలి.

**10.2 రెండు విధాలైన నాయకత్వ శిక్షణా కార్యక్రమాలు ఉంటాయి. అ శిక్షణలు పొందడానికవసరమైన అర్హతలు ఈ విధంగా ఉన్నాయి:**

గ్రామాలలో/స్థానికంగా నిర్వహించే నాయకత్వ శిక్షణా కార్యక్రమం: ఒక్కో ప్రాంతంలో/గ్రామంలో సమాజ ఉన్నతికి, ప్రత్యేకించి అల్పసంఖ్యాక వర్గాల మహిళల సంక్షేమం కొరకై నిబద్ధత తో పనిచేసే అంకిత భావం, ప్రేరణ కలిగిన 50 మంది మహిళల వరకూ ఒక జట్టుగా ఏర్పరిచి నాయకత్వ శిక్షణ ఇవ్వబడుతుంది. ఒక నాలబై మహిళలున్న జట్టులో కనీసం 10 % మంది పడవ తరగతి పాసై ఉండాలి. పదవ తరగతి పాసైనవారు సులభంగా దొరకనప్పుడు 5 వ తరగతి పాసైన వారు ఉండాలి. రెసిడెన్షియల్ శిక్షణా సంస్థలలో నాయకత్వ శిక్షణ: ఈ శిక్షణా కార్యక్రమానికి 50 మంది మహిళలు ఎంపిక చేయబడతారు. అయితే ఒక్కో గ్రామం/ప్రాంతం నుండీ 5 మందిగన్నా ఎక్కువమందిని ఎంపిక చేయరు. వీరికి కనీసం డిగ్రీ వరకూ చదువుకొని ఉండాలి. గ్రాడ్యుయేట్లు సులభంగా దొరకని సందర్భాలలో 10 వ తరగతి కనీస విద్యార్హత. వీరు అంకిత భావం, ప్రేరణ, ఆరోగ్యం కలిగి ఉండి సమాజానికి, ప్రత్యేకించి అల్పసంఖ్యాక వర్గాల మహిళల ఉన్నతికి కృషిచేయడానికి సంసిద్ధంగా ఉండాలి.

**శిక్షణ రకాలు మరియు వర్క్ షాపు:**

సాధారణంగా మహిళలు, అందునా గ్రామీణ మహిళలు ఇల్లు వదిలిపెట్టి రావడం కుదరదు కాబట్టి వారికి వేరుగా, సమాజానికి, ప్రత్యేకించి, మహిళల ఉన్నతికి కృషిచేసే కొంతమంది విద్యావంతులైన, కొత్తతరం మహిళలకు వేరుగా రెండు రకాల శిక్షణా కార్యక్రమాలు జరుపబడతాయి:

**అ) గ్రామంలో/స్థానికంగా జరిగే నాయకత్వ వికాస శిక్షణ :**

గ్రామంలో / స్థానికంగా ఉన్న సదుపాయాలను వినియోగించుకుని, ఒక హాలు అద్దెకు తీసుకుని కానీ, ఒక టెంటు వేసికానీ ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది. శిక్షణా కాలం ఒక ఆరు రోజుల పాటు ఉంటుంది. అయితే ఒక్కసారి కాకుండా మూడుసార్లకు తక్కువకాకుండా ఒక మూడు నెలల లోపు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అయితే ఈ శిక్షణా కార్యక్రమం జరిపే రోజులు పండగలు, పబ్బాలు, వ్యవసాయ పనులు లేని రోజులు అయ్యుండేలా చూసుకోవాలి. అల్పసంఖ్యాకవర్గాల మహిళల నాయకత్వ శిక్షణను నిర్వహించే సంస్థ, ఈ పథకం నిర్ణయించిన అర్హతల మేరకు శిక్షణ పొందే మహిళలను ఎంపిక

చేయవలసి ఉంటుంది. స్థానిక భాషల్లో ప్రింటు చేయబడిన శిక్షణాంశాలను కూడా సదరు సంస్థ అందచేస్తుంది. శిక్షణా కార్యక్రమంలో చేరేందుకు కొంతమంది మహిళలకు వారు చేసే కూలిపనిని వదులుకుని శిక్షణా కార్యక్రమానికి హాజరయినందుకు గాను కొంత ఎలవెన్సు/విద్యార్థి వేతనం (స్టైపండ్) కూడా ఇవ్వబడుతుంది. శిక్షణ జరిగే సమయంలో వారి పిల్లలను చూసుకునేందుకు క్రెష్ సదుపాయం, భోజన వసతి కూడా కల్పించబడతాయి. శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించే సంస్థ నియమించే శిక్షకులలో కనీసం మూడింట రెండు వంతులమంది మహిళలు ఉండాలి. పేరా 20.3 లో సూచించబడిన అంశాలను వారు స్థానిక భాషలలో వివరించగలిగిఉండాలి.

**ఆ) రెసిడెన్షియల్ శిక్షణా సంస్థలలో నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం:**

కేంద్ర/రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రభుత్వాలు నిర్వహించే శిక్షణా సంస్థలలో అర్హత కలిగిన, ఎంపిక చేసిన మహిళలకు శిక్షణ ఇవ్వబడుతుంది. మైనారిటీ మంత్రిత్వ శాఖ లోని కమిటీ ఆమోదించిన స్థూలమైన మాడ్యూళ్ళ ప్రకారం శిక్షణ జరుగుతుంది. శిక్షణ మూడునెలల కాలంలో రెండు దశలలో ఒక్కోసారి మూడు రోజుల చొప్పున మొత్తం ఆరు రోజులపాటు జరుగుతుంది. శిక్షణా కార్యక్రమం పండగలు, పబ్బాలు, వ్యవసాయపు పనుల సీజను కాకుండా ఉన్న రోజులలో నిర్వహించాలి. శిక్షకు అవసరమైన ఫీజు, శిక్షణాంశాలు, వసతి, భోజనఫలహారాలు, ప్రయాణం ఖర్చులు పథకం భరిస్తుంది. శిక్షణాకాలంలో ట్రైనీలకు ఎలవెన్స్/విద్యార్థివేతనం (స్టైపండ్) ఇవ్వబడుతుంది. అల్పసంఖ్యాకవర్గాల మహిళల నాయకత్వ శిక్షణను నిర్వహించే సంస్థ, ఈ పథకం నిర్ణయించిన అర్హతల మేరకు శిక్షణ పొందే మహిళలను ఎంపిక చేయవలసి ఉంటుంది. ఈ సంస్థలు మహిళా అభ్యర్థులను ఎంపిక చేయడంలో శిక్షణా సంస్థను కూడా సంప్రదించవచ్చు. ఈ పథకంలోని 9 వ పేరా లో, 20.3 వ పేరా లో సూచించిన మేరకు కమిటీ సిఫార్సు చేసిన శిక్షణా మాడ్యూళ్లను ఈ నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం విధిగా వివరిస్తుంది.

**వర్క్ షాప్**

11.2 ఈ సంస్థ జిల్లా కలెక్టర్/డిప్యూటీ కమిషనర్ / సబ్-డివిజనల్ అధికారి/బ్లాక్ డెవలప్మెంట్ అధికారి సహకారంతో కనీసం ఒక పూట వర్క్ షాప్ నిర్వహిస్తుంది. ఈ సంస్థ నాయకత్వ వికాస శిక్షణా పథకం కింద తాము చేపట్టే మహిళా సాధికారత కార్యక్రమం గురించి జిల్లా, సబ్-డివిజన్ / బ్లాకు స్థాయిలోని ప్రభుత్వాధికారులకు, బ్యాంకర్లకు, పంచాయతీ రాజ్ అధికారులకు అవగాహన కల్పిస్తుంది. ఈ మహిళలకు ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు ఉన్నప్పుడు వాటికి తగిన పరిష్కారాలు చూపమని ఈ మహిళా బృందాలు కోరినప్పుడు వారికి సహాయపడవలసినదిగా ఈ అధికారులకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. శిక్షణా కార్యక్రం జరిగిన గ్రామం/ప్రాంతం ఉన్న జిల్లా/సబ్-డివిజన్/బ్లాకు స్థాయిలలో ఒక్కో వర్క్ షాపు జరుగుతుంది. సంస్థ నిర్వహించిన శిక్షణా కార్యక్రమం తాలూకు ఆడియో-వీడియో క్లిప్పులు ఈ వర్క్ షాపులలో చూపించబడతాయి.

**పథకం అమలుచేయడానికయ్యే ఖర్చు మరియు శిక్షణా కోర్సుల నిర్వహణకు ఏజన్సీ /ఎస్.జి.ఒ. కిచ్చే ఫీజు/ఖర్చులు**

1.2. ఈ శిక్షణా పథకాన్ని అమలుచేసే సంస్థకు శిక్షణ పొందడానికి అర్హులైన మహిళలను వెతకడానికి, ప్రోత్సహించడానికి, గుర్తించి ఎంపిక చేయడానికి; శిక్షణా కార్యక్రమానికి, రవాణాకి, శిక్షకుల గౌరవవేతనానికి, శిక్షణా కార్యక్రమం తరువాత వారికి చేయూతనివ్వడానికి, పర్యవేక్షించడానికి, రిపోర్టులు తయారుచెయ్యడానికి అయ్యే ఖర్చులు ఇవ్వబడతాయి.

**అ) కార్యక్రమాన్ని పెంచి, పోషించడం:**

నాయకత్వ శిక్షణ పొందిన మహిళలకు శిక్షణ కాలం తరవాత చేయూతనివ్వడం జరుగుతుంది. ఈ సేవ, శిక్షణ మొదలైన నాటి నుండి ఏడాది పాటు కొనసాగుతుంది. శిక్షణ పొందిన మహిళలను ఈ కార్యక్రమం నిర్వాహకులు ప్రాజెక్టు కాలంలో కనీసం నెలకొకసారైనా వారి గ్రామానికి/ప్రాంతానికి వెళ్లి కలుస్తారు. ఈ పథకం విజయవంతమవడానికి ఇది అత్యంత కీలకం. పథకం యొక్క 5, 9 మరియు 20.3 పేరాలలో సూచించినట్లు ఈ మహిళలు పరిష్కారం కొరకు వారి సమస్యలు, ఫిర్యాదులు అధికారుల ముందు ఉంచడానికి వారికి తగిన మార్గదర్శకత్వం, తోడ్పాటు ఈ పద్ధతిలో లభిస్తాయి.

**పర్యవేక్షణ మరియు రిపోర్టింగ్:** శిక్షణ పొందిన మహిళలకు తోడ్పాటు అందించే సమయంలోనే అవసరమైన సందర్భాలలో దిద్దుబాటు చర్యలు చేపట్టడం జరుగుతుంది. నిర్దేశిత ఫార్మాట్లలో మంత్రిత్వ శాఖకు సదరు సంస్థ నెలవారీ/త్రైమాసిక రిపోర్టులు, ప్రాజెక్టు సమాప్తి రిపోర్ట్లు సమర్పిస్తుంది.

12.1 **ఏజెన్సీ ఫీజులు/చార్జీలు:** పథకాన్ని సక్రమంగా, సకాలంలో విజయవంతంగా అమలుచేసినందుకు, పథకంలోని 14 వ పేరా లో సూచించిన రేట్ల మేరకు సంస్థకు ఏజెన్సీ ఫీజులు/చార్జీలు చెల్లించబడతాయి.

**మంత్రిత్వ శాఖ నిర్వహణా వ్యయం:**

13. ఈ పథకానికి కేటాయించిన నిధులలో 1.5 % వరకూ నిధులను నిర్వహణ వ్యయానికి మంత్రిత్వ శాఖ వినియోగించుకోవచ్చును. కంప్యూటర్లు, సంబంధిత పరికరాలు, డిజిటల్ కెమేరాలు, ఫర్నీచరు, స్టేషనరీ వంటివికొనడానికి, సాఫ్ట్వేర్ రూపొందించడానికి, డేటా ను కంప్యూటర్ లో ఎక్కించి, విశ్లేషించే సిబ్బందిని చేర్చుకునేందుకు, ప్రతిపాదనలను పరిశీలించేందుకు, నివేదికలను పరివీక్షించి, పరిశీలించేందుకు, నోట్సు, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు , రిపోర్ట్ల తయారుచెయ్యడానికి, మంత్రిత్వ శాఖ వెబ్సైటులో సమాచారాన్ని ఉంచడానికి, ప్రశ్నోత్తరాల సదుపాయానికి టెలిఫోను నడపడానికి, లేదా ఇటువంటి పనులను బయటివారికి ఇచ్చి చేయించుకోవడానికి ప్రకటన ఇవ్వడానికి, బోధనా సామగ్రిని, ట్రైనింగ్ మెటీరియల్ ను తయారు చేయడానికి ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

**రేట్లు:**

ఈ కార్యక్రమాన్ని అమలుచేసే సంస్థలకు అందుకునిమిత్తం ఆర్థిక సహాయం అందచేయబడుతుంది. ఐటెంవారీగా రేట్లు ఈ పట్టికలో ఇవ్వబడ్డాయి. కార్యక్రమం అమలు జరుగుతున్నా ప్రాంతాన్ని బట్టి, శిక్షణా సంస్థలకు చెల్లించవలసిన రుసుము బట్టీ, వసతి సౌకర్యాల ధరను బట్టీ ఈ రేట్లు కొద్దిగా మారవచ్చు. ఒక్కో ట్రైనింగ్ కి ఇక్కడ చూపించిన ఖర్చు 50 మహిళల జట్టుకు గరిష్టంగా అనుమతింపబడే

మొత్తం. నిశ్చయించబడ్డ అలవెన్స్/స్టైపండ్ తప్పనించి ఐటెంవారీ ఖర్చులు అటూ ఇటీ మారినా, అనుమతించదగ్గ మొత్తాన్ని మాత్రం దాటకూడదు. శిక్షణా కార్యక్రమం, రవాణాకివంటివాటికి ప్రతిపాదించిన వ్యయాన్ని సమర్థించే పత్రాలను ప్రాజెక్టు ప్రతిపాదనకు జతచేయాలి. ఈ రేట్లు క్రింది పట్టికలో ఇవ్వబడ్డాయి.

| అల్పసంఖ్యాక వర్గ మహిళల నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం యొక్క రేట్ల వివరాలు | | | | | |
|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం లో ఏ అంశానికి అయ్యే ఖర్చు | వ్యక్తుల సంఖ్య | ఒక రోజునకయ్యే ఖర్చు (రూ.లో) | వ్యవధి(రోజులలో / ఎన్నిసార్లు ) | మొత్తం ఖర్చు (రూ. లలో) |
| 1 | **(i) గ్రామంలో / స్థానికంగా జరిగే నాయకత్వ వికాస శిక్షణ** | | | | |
| | (a) అధ్యాపకులకు/నిపుణులకు ఇచ్చే ఫీజు/గౌరవ వేతనం | 2 | 500 | 6 | 6000 |
| | (b) అధ్యాపకులకు/నిపుణులకు అయ్యే రాకపోకల ఖర్చు | 2 | 2500 | 3 | 15000 |
| | (c) అధ్యాపకుల వసతి ఖర్చు | 2 | 250 | 6 | 3000 |
| | (d) శిక్షణా స్థలం, ఫర్నీచర్, క్రేచ్ సదుపాయానికయ్యే అద్దె ఖర్చు | 50 | 750 | 6 | 4500 |
| | (e)శిక్షణ పొందే మహిళల భోజనానికయ్యే ఖర్చు | 50 | 50 | 6 | 15000 |
| | (f) దృశ్య/శ్రవణ సాధనాలు ఉపయోగించడానికి/అద్దెకు తీసుకొనడానికి అయ్యే ఖర్చు, ట్రైనింగ్ కిట్లు తయారుచెయ్యడానికి, వివిధ కార్యక్రమాల ఫోటోలు వంటి దృశ్య/శ్రవణ క్లిప్పులు తియ్యడానికయ్యే ఖర్చు | 50 | 2000 | 6 | 12000 |
| | (g) బోధనా సామగ్రిని, స్థానిక భాషలలో పాఠాలను పంచిపెట్టడానికి, కాగితాలు, కలాల వంటివాటికయ్యే ఖర్చు | 50 | 200 | 3 | 10000 |
| | (h)మహిళలకిచ్చే ఎలవెన్సు/విద్యార్థి వేతనం | 50 | 50 | 6 | 15000 |
| | **ఇక్కడి వరకు అయిన మొత్తం** | | | | **80500** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | **(ii)కార్యక్రమం అమలుకు సంస్థకు అయ్యే ఖర్చు** | | | | |
| | (a) అర్హులైన మహిళలను, ప్రోత్సహించి, గుర్తించి, ఎంపిక చేయడానికయ్యే ఖర్చు | 50 | 50 | 1 | 2500 |
| | (b)ఫెసిలిటేటర్లు ప్రాజెక్టుకాలంలో శిక్షణ పొందినవారికి చేయూతనివ్వ డానికీ, పరివీక్షణ, రిపోర్టింగ్ చేయడానికయ్యే ఖర్చు | 50 | 400 | 12 | 4800 |
| | **ఇక్కడి వరకు అయిన మొత్తం** | | | | **7300** |
| | **(iii)** సంస్థ ఫీజులు/చార్జీలు | | | 25000 | 25000 |
| | **ఇక్కడి వరకు అయిన మొత్తం** | | | | **25000** |
| | **మొత్తం** | | | | **112800** |
| 2 | **(i) రెసిడెన్షి యల్ శిక్షణా సంస్థలలో నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం** | | | | |
| | (అ) ఫీజు, వసతి, ఆహారం వంటివాటికి (అయిన ఖర్చు ఇవ్వబడుతుంది) | 50 | 1000 | 6 | 300000 |
| | (ఆ) పాఠాలు, శిక్షణా సామగ్రి, సమాచార పుస్తకాలు, ప్రభుత్వ పథకాల, కార్యక్రమాల, సంబంధిత చట్టాల కాపీలు, కాగితాలు, కలాల వంటివి | 50 | 600 | 1 | 30000 |
| | ఇ) రవాణా ఖర్చులు (అయిన ఖర్చు ఇవ్వబడుతుంది) | 50 | 2500 | 2 | 250000 |
| | ఈ) మహిళలకు ఎలవెన్స్/విద్యార్థి వేతనం | 50 | 100 | 6 | 30000 |
| | **ఇక్కడి వరకు అయిన మొత్తం** | | | | **610000** |
| | **(ii) కార్యక్రమం అమలుకు సంస్థకు అయ్యేఖర్చు** | | | | |
| | (a) అర్హులైన మహిళలను, ప్రోత్సహించి, గుర్తించి, ఎంపిక చేయడానికయ్యే ఖర్చు | 50 | 50 | 1 | 2500 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | (b) ఫెసిలిటేటర్లు ప్రాజెక్టు కాలంలో శిక్షణ పొందినవారికి చేయూతనివ్వ డానికీ, పరివీక్షణ, రిపోర్టింగ్ చేయడానికయ్యే ఖర్చు | 50 | 400 | 12 | 4800 |
| | **ఇక్కడి వరకు అయిన మొత్తం** | | | | **7300** |
| | **(iii)** సంస్థ ఫీజులు/చార్జీలు | | 25000 | | 25000 |
| | **ఇక్కడి వరకు అయిన మొత్తం** | | | | **25000** |
| | **మొత్తం** | | | | **642300** |

| | | **వర్క్ షాప్ ల సంఖ్య** | **ఒక వర్క్ షాప్ కయ్యే ఖర్చు (రూపాయలలో)** | **మహిళల సంఖ్య** | **మొత్తం ఖర్చు (రూపాయలలో)** |
|---|---|---|---|---|---|
| 3. | జిల్లా, సబ్-డివిజన్ / బ్లాకు స్థాయిలోని ప్రభుత్వాధికారులకు, బ్యాంకర్లకు, పంచాయతీ రాజ్ అధికారులకు అవగాహన కల్పించడానికి శిక్షణా కార్యక్రమం తాలూకు ఆడియో-వీడియో క్లిప్పులు ఉపయోగించి ఎన్. జి.ఓ. సంస్థ జిల్లా కమిషనర్ / సబ్-డివిజనల్ అధికారి/బ్లాక్ డెవలప్మెంట్ అధికారి సహకారంతో నిర్వహించే ఒక పూట వర్క్ షాప్ | జిల్లాకి ఒకటి | 15,000 | | 15,000 |

| **సంవత్సరం** | **శిక్షణా కార్యక్రమం రకం / దేనికి ఖర్చయ్యింది** | శిక్షణా కార్యక్రమం/ వర్క్ షాప్ ఖర్చు (రూపాయలలో) | శిక్షణ ఇవ్వాల్సిన బృందాల/బ్యాచి ల సంఖ్య | శిక్షణ ఇవ్వాల్సిన మహిళల సంఖ్య | నిధుల అవసరం (రూపాయల లో) |
|---|---|---|---|---|---|
| **2009-10** | **గ్రామంలో / స్థానికంగా జరిగే నాయకత్వ వికాస శిక్షణ** | **112800** | **650** | **32500** | **73320000** |
| | **రెసిడెన్షియల్ శిక్షణా సంస్థలలో నాయకత్వ** | **642300** | **9** | **450** | **5780700** |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | వికాస శిక్షణా కార్యక్రమం | | | | |
| | ఇక్కడి వరకు అయిన మొత్తం | | | | 79100700 |
| | అధికారులకు జరిపే వర్క్ షాప్ లు | 15000 | 8 | | 120000 |
| | మొత్తం | | | | 79220700 |
| | మంత్రిత్వ శాఖ నిర్వహణా వ్యయం @ 1.5 % | | | | 1188311 |
| | 2009-10 లో మొత్తం | | 659 | 32950 | 80409011 |
| 2010-11 | గ్రామంలో / స్థానికంగా జరిగే నాయకత్వ వికాస శిక్షణ | 112800 | 1100 | 55000 | 124080000 |
| | రెసిడెన్షియల్ శిక్షణా సంస్థలలో నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం | 642300 | 37 | 1850 | 23765100 |
| | ఇక్కడి వరకు అయిన మొత్తం | | | | 147845100 |
| | అధికారులకు జరిపే వర్క్ షాప్ లు | 15000 | 10 | | 150000 |
| | మొత్తం | | | | 147995100 |
| | మంత్రిత్వ శాఖ నిర్వహణా వ్యయం @ 1.5 % | | | | 2219927 |
| | 2010-11 లో మొత్తం | | 1245 | 56850 | 150215027 |
| 2011-12 | గ్రామంలో / స్థానికంగా జరిగే నాయకత్వ వికాస శిక్షణ | 112800 | 1800 | 90000 | 203040000 |
| | రెసిడెన్షియల్ శిక్షణా సంస్థలలో నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం | 642300 | 60 | 3000 | 38538000 |
| | ఇక్కడి వరకు అయిన మొత్తం | | | | 241578000 |
| | అధికారులకు జరిపే వర్క్ షాప్ లు | 15000 | 80 | | 4831560 |
| | మొత్తం | | | | 246409560 |
| | మంత్రిత్వ శాఖ నిర్వహణా | | | | 3696143 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | వ్యయం @ 1.5 % | | | | |
| | 2011-12లో మొత్తం | | | | |
| | | | 1860 | 93000 | 250105703 |
| 11th Plan | గ్రామంలో / స్థానికంగా జరిగే నాయకత్వ వికాస శిక్షణ | | 3550 | 177500 | 400440000 |
| | రెసిడెన్షి యల్ శిక్షణా సంస్థలలో నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమం | | 106 | 5300 | 68083800 |
| | ఇక్కడి వరకు అయిన మొత్తం | | | | |
| | అధికారులకు జరిపే వర్క్ షాప్ లు | | 98 | | 5101560 |
| | మొత్తం | | | | 7104380 |
| | మంత్రిత్వ శాఖ నిర్వహణా వ్యయం @ 1.5 % | | | | |
| | 11 వ ప్రణాలికా కాలంలో మొత్తం | | 3656 | 182800 | 480729740 |

**ఆర్థిక, భౌతిక లక్ష్యాలు:**

**15.** ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా, విశేషించి అల్పసంఖ్యాక వర్గ ప్రజలు అధికంగా నివసించే జిల్లాలలో, బ్లాకులలో, నగరాలలో అమలు చేయడం జరుగుతుంది. 2009 -10 నుండి 2011 - 12 మధ్య కాలంలో 182 ,800 మంది మహిళలకు శిక్షణ ఇవ్వాలన్నది ఈ పథకం ఉద్దేశ్యం. 2009 -10 కి రూ. 8,000 కోట్ల వ్యయంతో 182 , 800 మంది మహిళలకు శిక్షణ ఇవ్వాలన్నది ఈ పథకం లక్ష్యం. పదకొండవ ప్రణాళికలో మూడు సంవత్సరాలు ఈ పథకం అమలుకు అవసరమైన నిధులు రూ. 48.00 కోట్లు. సంవత్సరాల వారీగా ఈ మొత్తం ఈ విధంగా ఉంది.

| | శిక్షణ పొందే బృందాల / జట్ల సంఖ్య | శిక్షణ పొందే మహిళల సంఖ్య | నిధుల అవసరం |
|---|---|---|---|
| **2009-10** లోని మొత్తం | 659 | 32950 | 80409011 |
| **2010-11** లోని మొత్తం | 1245 | 56850 | 150215027 |
| **2011-12** లోని మొత్తం | 1860 | 93000 | 250105703 |
| **11** ప్రణాళిక లోని మొత్తం | 3764 | 182800 | 480729740 |

**ప్రకటన:**

16. అర్హత గలిగిన సంస్థల నుండి దరఖాస్తులు కోరుతూ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాతీయ వార్తా పత్రికలలో ప్రకటన ఇస్తుంది.

**ఎస్.జి.ఓ.లు/సంస్థలకి ఉండవలసిన ప్రీ-క్వాలిఫికేషన్ లక్షణాలు**

17. మహిళా సంక్షేమానికి, విశేషించి అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన మహిళల సంక్షేమం కోసం క్షేత్ర స్థాయిలో అంకిత భావంతో పనిచేసే జాతీయ, ప్రాంతీయ ఎన్.జి.ఓ. లను/సంస్థలను మాత్రం ఎంపిక చేసేందుకు చాలా ఖచ్చితమైన ప్రీ-క్వాలిఫికేషన్ అర్హతా ప్రమానాలను పాటించడం జరుగుతుంది. ప్రాజెక్టు అమలుకు స్థానికంగా పనిచేసే ఇతర సంస్థలను నియమించగల సిబ్బంది, ఆర్థిక వనరులు మరియు అవస్థాపన సౌకర్యాలు ఉండాలి.

సంస్థలను ఎంపిక చేడానికి ఉండవలసిన అర్హతలు ఈ దిగువన ఇవ్వబడ్డాయి. జి.ఎఫ్.ఆర్. (జెనరల్ ఫైనాన్షియల్ రూల్స్' కింద కానీ, దీనికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కానీ వీటిని సవరించవచ్చు.

సంస్థలను ఎంపిక చేడానికి ఉండవలసిన అర్హతలు ఈ దిగువన ఇవ్వబడ్డాయి. జి.ఎఫ్.ఆర్. (జెనరల్ ఫైనాన్షియల్ రూల్స్' కింద కానీ, దీనికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు కానీ వీటిని సవరించవచ్చు.

ఆసక్తిగల సంస్థలు ఈ మేరకు తగిన ఆధారాన్ని చూపించే పత్రాలను అందచేయగలిగి ఉండాలి. ఎటువంటి మచ్చలేని, మంచి పేరు, గుర్తింపు ఉన్న సంస్థను ఎంపిక చేయడమే దీని ఉద్దేశ్యం.

(అ) సదరు సంస్థ రిజిస్టరు చేయబడి ఉండాలి. గత అయిదేళ్లగా పనిచేస్తూ ఉండి ఉండాలి.

(ఆ) సంస్థ ప్రస్తుతం పనిచేస్తూ ఉండి ఉండాలి. ఈ పథకం కింద కార్యక్రమాలు చేపట్టే ప్రాంతంలో ప్రాజెక్టను అమలుచేసిన అనుభవం ఉన్న సంస్థలకు ప్రాధాన్యత ఉంటుంది.

(ఇ) సదరు సంస్థ మహిళలలకు కనీసం ఒక్క శిక్షణా కార్యక్రమమైనా నిర్వహించిఉండాలి. మహిళలకు సంబంధించిన అంశాల మీద, ప్రత్యేకించి మైనారిటీ మహిళలతో కలిసి పనిచేసిన సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

(ఈ) ప్రభుత్వ, ద్వి-పాక్షిక, బహు-పాక్షిక ఫండింగ్ ఏజెన్సీలు/సంస్థలు, లేదా యునైటెడ్ నేషన్స్ వంటి సంస్థల ఆర్థిక సహాయంతో ప్రాజెక్టులను అమలుచేసిన అనుభవం ఉన్న సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఉ) ఆ సంస్థ గత 3 సంవత్సరాలగా సంవత్సరానికి ఒక కోటి రూపాయల బడ్జెట్ తో నడుస్తూ ఉన్నదై ఉండాలి. నష్టాల బాటలో నడుస్తూ ఉన్నదై ఉండరాదు.

ఉ) ఆ సంస్థ గత 3 సంవత్సరాల వార్షిక అక్కౌంట్లు, వార్షిక రిపోర్టులు పూర్తిచేసి ఉండాలి. అక్కౌంట్లు ఆడిట్ చేయబడి ఉండాలి.

ఊ) ఆ సంస్థ జరుపవలసిన స్టాట్యు టరీ సమావేశాలన్నీ జరిపి ఉండాలి.

ఎ) రాష్ట్ర/యూనియన్ టెరిటరీ స్థాయిలలో, మరియు దిగువ స్థాయిలలో ఆ సంస్థకున్న కార్యాలయాల గురించిన వివరాలన్నీ ఆ సంస్థ అందచేయాలి.

ఏ) ప్రభుత్వం నడుపుతున్న శిక్షణా సంస్థలతో సదరు సంస్థకున్న సహకార బాంధవ్యాన్ని గురించిన వివరాలను సంస్థ తెలియచేయాలి.

ఐ) ఆ ప్రాంతంలో ఆ సంస్థ అంతకు ముందు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి ఉండాలి.

ఒ) మహిళలకు నాయకత్వ వికాసంలో శిక్షణ ఇవ్వడంలో, మహిళలకు సంబంధించిన అంశాలలో, వారికి చేయూతనియ్యడంలో నైపుణ్యం ఉన్న ముఖ్యమైన సిబ్బందిని సంస్థ కలిగి ఉండాలి.

ఓ) సంస్థ ఈ పథకం అమలుకి నియమించే క్షేత్ర స్థాయి కార్యకర్తలలో/ఫెసిలిటేటర్ల లో మూడింట రెండు శాతం మంది సంబంధిత అనుభవం కలిగిన మహిళలై ఉండాలి.

ఔ) ఇటువంటి ప్రాజెక్ట్లను నిర్వహించే సామర్థ్యం ఉన్నట్లు నిరూపించే పత్రాలను, ఆనవాళ్ళను సంస్థ చూపించాలి.

అం) సదరు సంస్థ మతపరమైనది, రాజకీయపరమైనది కాకూడదు. అటువంటి సంస్థలకు అనుబంధమైనది కూడా అయి ఉండరాదు.

అః) సదరు సంస్థ ఏ ప్రభుత్వ శాకచే కానీ/ ఏజెన్సీ చేత కానీ బహిష్కరింపబడి ఉండరాదు. సంస్థ కానీ, సంస్థలోని సిబ్బంది కానీ ఎటువంటి సివిలు లేదా క్రిమినల్ కోర్టు వ్యవహారాలలో చిక్కుకుని ఉండరాదు.

**నియమ నిబంధనలు**

18. ఆర్థిక సహాయాన్ని అందచేయడానికి ఈ దిగువన ఇవ్వబడిన నియమ నిబంధనలు వర్తిస్తాయి. పరిస్థితినిబట్టి మంత్రిత్వ శాఖ ఈ నియమ నిబంధనలను సవరించవచ్చు.

అ) ప్రాజెక్టును అమలుచేసే సంస్థ, సంస్థ యొక్క ప్రధాన కార్యాలయం, ఫీల్డు ఆఫీసులు, లాండ్ లైన్ టెలిఫోను నంబర్లు, సిబ్బంది, గతంలో అంశత చేపట్టిన కార్యక్రమాలు వంటి పూర్తి వివరాలతో కూడిన వెబ్సైటును కలిగి ఉండాలి. ఈ పథకం కింద శిక్షణ పొందిన మహిళల పేర్లు, చిరునామా, ఫోను నంబర్లు వంటి వివరాలను, శిక్షణా కాలం తరువాత, నర్చరింగ్/హాండ్ హోల్డింగ్ కాలం లో తాము తమ జీవితాలను, పరిస్థితులను మార్చుకునేందుకు చేసిన ప్రయత్నాలను, పనులను గురించిన వివరాలు పొందుపరచి మంత్రిత్వ శాఖకు అందచేయాలి.

ఆ) మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విధించిన ఈ నియమ నిబంధనలకు అంగీకరిస్తూ, ఈ పథకం అమలకు బాధ్యత తీసుకునే వ్యక్తి పేరుమీద సంస్థ ఒక జామీను పత్రం సమర్పిస్తుంది. దీనితోబాటు ఇద్దరు షూరిటీలు సంతకం పెట్టిన బాండ్ ను కూడా జతచేస్తుంది. మంజూరు చేయబడిన మొత్తానికి ఎక్కౌంటు చూపే బాధ్యత కూడా సంస్థ వహిస్తుంది. మంజూరు చేయబడిన నిధులు అందుకున్న సంస్థ ప్రభుత్వం నడిపే సంస్థ కానీ, విశ్వవిద్యాలయం కానీ అయినప్పుడు, సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్, 1860 కింద రిజిస్టరు అయిన సొసైటీ కానీ, సహకార సంస్థ కానీ, బాగా పేరు పొందిన సంస్థ కానీ అయినప్పుడు షూరిటీలు ఉండాలని మంత్రిత్వ శాఖ కోరదు.

ఇ) మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన నిధులకు ప్రాజెక్టు అమలుచేసే సంస్థ విడిగా ఒక ఎక్కౌంటుని నిర్వహిస్తుంది. మంత్రిత్వ శాఖ తనిఖీ చేయాలని కోరినప్పుడు సంస్థ ఆ అక్కౌంటును అందుబాటులో ఉంచుతుంది.

ఈ) మంజూరు చేసిన నిధులను ప్రాజెక్టు అమలుచేసే సంస్థ నిర్దేశిత ప్రయోజనాలకు మాత్రమే వినియోగిస్తుంది. దీనికి విరుద్ధంగా జరిగిన పక్షంలో ప్రభుత్వం నుండి స్వీకరించిన నిధులను 18 % శిక్షా వడ్డీతో తీర్చేటట్లు, ప్రభుత్వం తీసుకునే మరే ఇతర చర్యకు కట్టుబడి ఉండేటట్లు సంస్థ హామీ ఇస్తుంది.

ఉ) శిక్షణ పొందే మహిళలు అందుకు ఉండవలసిన అర్హతలు కలవారై ఉండేటట్లు చూసే బాధ్యత కూడా ఆ సంస్థదే.

ఊ) ప్రాజెక్టుకి సంబంధించిన పుస్తకాలను కేంద్ర ప్రభుత్వ / రాష్ట్ర ప్రభుత్వ / యు.టి. అధికారులు తనిఖీ చేయడానికి ఇవ్వగలమని సంస్థ హామీ ఇవ్వాలి.

ఎ) ప్రాజెక్టు పూర్తి అయిన తరువాత మైనారిటీ మంత్రిత్వ శాఖకు ప్రాజెక్టు అమలుచేసిన సంస్థ యుటిలైజేషన్ సర్టిఫికేటు (జి.ఎఫ్.ఆర్. - 19A ), ఆడిట్ చేయబడిన అక్కౌంట్లు, చార్టర్డ్ అక్కౌంటెంట్ ఇచ్చిన సర్టిఫికేటుకు ఈ దిగువన పేర్కొన్న పత్రాలతో జతచేసి సమర్పించాలి:-

i) తగిన రీతిలో ఆడిట్ చేయబడిన ఆదాయవ్యయాల అక్కౌంట్ / బ్యాలెన్స్ షీట్, ఆ సంవత్సరంలో సంస్థ అందుకున్న నిధులు, సంస్థ చెల్లించిన మొత్తాలతో బాటు

ii) అదే ప్రాజెక్టుకు ఆ సంస్థ మరే ఇతర మంత్రిత్వ శాఖ / భారత ప్రభుత్వ/రాష్ట్ర ప్రభుత్వ/యు.టి. శాఖ నుండి మరే ఇతర ప్రభ్వ్య, ప్రభుత్వేతర, ద్వైపాక్షిక, బహు పాక్షిక ఫండింగ్ ఏజెన్సీల నుండి కానీ, యునైటెడ్ నేషన్స్ నుండి కానీ నిధులు స్వీకరించనట్లుగా ఇచ్చే ధృవపత్రం

ఏ) శిక్షణా కార్యక్రమం/వర్క్ షాపు భారత ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తరఫున నిర్వహిస్తున్నట్లు తెలియచేసే విధంగా కార్యక్రమం జరిగే ప్రదేశంలో బ్యానర్లను, బోర్డులను అమర్చాలి.

ఐ) అవసరమైతే శిక్షణా కార్యక్రమాలను వీక్షించడానికి, అధికారులను పంపించడానికి శిక్షణా కార్యక్రమాల వివరాలను ముందస్తుగా మంత్రిత్వ శాఖకు / రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచెయ్యాలి.

ఒ) శిక్షణా కార్యక్రమాలను జరిపినట్లు ఆధారాలు చూపించడానికి మంత్రిత్వ శాఖకు ఫోటోలు, వీడియోలు సమర్పించాలి. ఈ కార్యక్రమానికి సంబంధించి ముద్రించిన కరపత్రాలను, ప్రచార సమాచారాన్నీ మంత్రిత్వ శాఖకు అందచేయాలి.

ఓ) కార్యక్రమంలో కానీ, అంచనా వేసిన వ్యయంలో కానీ ఏవైనా మార్పులు చేయమని సంస్థకు ఆదేశించే హక్కు భారత ప్రభుత్వానికి ఉంటుంది.

ఔ) నిధులు మంజూరు చేసేముందు మరే ఇతర నిబంధనలనైనా ప్రవేశపెట్టే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది.

**ఎస్.జి.ఓ.ల/సంస్థల ఎంపిక**

19. జెనరల్ ఫైనాన్షియల్ రూల్స్ ప్రకారం, ప్రభుత్వం ఈ మేరకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రీ క్వాలిఫికేషన్ అర్హతలను కలిగిఉన్న సంస్థలను కొన్నింటిని సెలక్షన్ కమిటీ ఎంపిక చేయడం జరుగుతుంది.

**ప్రాజక్టు ప్రతిపాదన తయారు చేయడం**

20.1 అల్పసంఖ్యాక వర్గ మహిళల నాయకత్వ వికాస శిక్షణా పథకాన్ని అమలుచేసే సంస్థలకు ఆర్థిక తోడ్పాటు అమ్దచేయబడుతుంది. ఎంపిక చేసిన సంస్థలను ప్రాజెక్టు ప్రతిపాదనలను తయారుచేయమని కోరడం జరుగుతుంది. ఈ ప్రతిపాదనలు మంత్రిత్వ శాఖలోని ఆమోద కమిటీ ముందుమ్చాబడుతుంది. మొత్తం ప్రాజెక్టు కాలం ఏడాదికి మించదు.

20.2 మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు సమర్పించిన నాయకత్వ వికాస శిక్షణా ప్రతిపాదన గ్రామ స్థాయి/స్థానిక ప్రతిపాదనలతో కూడిన ప్రాంతీయ ప్రణాళికగా ఉంటుంది. మహిళలకు సాధికారత చేకూర్చి, మనోధైర్యాన్ని కల్పించడానికి సలహాలు ఇవ్వడం, పర్యవసానాన్ని పరివీక్షించడం జోడించడం జరుగుతుంది. కనీస మౌలిక/ పౌర సౌకర్యాలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులూ, ఇతర సదుపాయాలూ లేని గ్రామాలను, ప్రాంతాలను ఎంపిక చేయాలి. ఇందువలన ఆ గ్రామం/ప్రాంతం లోని మహిళలకు సాధికారత కల్పిస్తే వారు గ్రామ, బ్లాకు, జిల్లా, రాష్ట్ర స్థాయిలోని సంబంధిత అధికారులను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోగలరు. ఒక్కో గ్రామం/ప్రాంతంలో, శిక్షణ పొందిన తరువాత ఆ వూరి మహిళలు పరిష్కరించుకోవాలనుకున్న సమస్యల జాబితాను ప్రణాళికలో చేర్చాలి.

20.3 మహిళల శిక్షణ కు ఎంపిక చేసిన గ్రామాలలోని సదుపాయాలను, సేవలను గురించిన బేస్ లైన్ సమాచారాన్ని ఈ ప్రతిపాదనలో పొందుపరచాలి. ప్రభుత్వ సిబ్బంది లభ్యత; ప్రస్తుతం ఉన్న అవస్థాపన సౌకర్యాలు /అందుబాటులో ఉన్న సేవలు; అందుతున్న సేవల స్థాయి, నాణ్యత; ఎదురౌతున్న సమస్యలు; (i) పాఠశాలల్లో విద్య , మధ్యాహ్న భోజనం; (ii) అంగన్వాడి కేంద్రాలలో టీకాలు, పోషణ; (iii) ఆరోగ్య కేంద్రాలలో / డిస్పెన్సరిలలో ఆరోగ్య సంరక్షణ, సంస్థాగత సేవలు, కుటుంబనియంత్రణ సేవలు (iv) రేషను షాపుల్లోని నిత్యావసర వస్తువులు; (v) మంచినీటి సరఫరా; (vi) మరుగుదొడ్లు/పారిశుధ్య సదుపాయాలు; (vi) విద్యుత్ సరఫరా ; (vii) ఉద్యోగ అవకాశాలు; (viii) నైపుణ్యాల పెంపు / శిక్షణా కార్యక్రమం; (ix) మహిళల పట్ల నేరాలు; (x) బ్యాంకింగ్ సేవలు వంటి వాటికి సంబంధించిన పథకాల అమలులో ఉన్న అవరోధాలు ఈ ప్రతిపాదనలో ఉండాలి. సాధికారత, మనోధైర్యం పెంపొందించుకున్న మహిళలు వారి సమస్యలను సంబంధిత అధికారులకు చెప్పి వారి హక్కులను కాపాడుకుంటారన్నది ఈ పథకం యొక్క ఉద్దేశ్యం.

20.4 వేసవి సెలవుల్లో పాఠశాలలకు సెలవులు ఉన్న రోజుల్లో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఆ సమయంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి పాఠశాల భవనాలు ఖాళీగా ఉండి, శిక్షణా వ్యయం తగ్గుతుంది.

20.5 ప్రభుత్వ అధికారులను శిక్షణా కార్యక్రమాలలో భాగస్వాములను చేయగలమన్న నమ్మకాన్ని వ్యక్తం చేసిన సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

20.6 నేషనల్ మైనారిటీస్ డెవలప్మెంట్ & ఫైనాన్స్ కార్పోరేషన్ (ఎన్.ఎం.డి.ఎఫ్.సి.) వారు వారి పథకం యొక్క మార్గదర్శకాల మేరకు శిక్షణ పూర్తయ్యాక ఆర్థిక సంబంధమైన కార్యక్రమాలు చేపట్టాలన్న ఉద్దేశ్యం ఉన్న బృందాలకు ప్రాధాన్యత ఇస్తుంది.

**కొలవగలిగిన ఫలితాలు**

21. ఒక గ్రామంలో/ప్రాంతంలోని మహిళలకు మహిళా నాయకత్వ వికాస శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం వలన కలిగే కొలవగల ఫలితాలను, వారు కలిసి కానీ, వ్యక్తిగతంగా కానీ సేవలను, సదుపాయాలను, నైపుణ్యాలను, అవకాశాలను అందుకోవడంలో నాయకత్వ పాత్రను వహించి, వారి హక్కులను కాపాడుకోగలిగే సామర్ధ్యం బట్టి, ప్రభుత్వం అందించే అభివృద్ధి ఫలాలలో వారి వంతును అందిపుచ్చుకుని వారి జీవితాలను, వారి జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవడం బట్టీ బేరీజు వెయ్యడం జరుగుతుంది. సంస్థ ప్రతిపాదించిన ప్రాజెక్ట్ ప్రపోజల్ లో ఇచ్చిన విధంగా మహిళా నాయకత్వ వికాస శిక్షణకు ఎంపిక చేసిన గ్రామాల/ప్రాంతాల బేస్ లైన్ సమాచారం ప్రకారం పౌర/ కనీస అవసరాలకు సంబంధించిన అవస్థాపన సౌకర్యాలు, సదుపాయాలూ, సేవల అందకుండా ఉండడం మరియు సామాజిక-ఆర్ధిక స్థితిగతులలో వచ్చిన మార్పును ప్రాజెక్టు కాలంలో  ఈ జోక్యం ముందు, తర్వాత అంచనా వేయబడుతుంది.

**సాంక్షనింగ్ కమిటీ (ఆమోదనా కార్యవర్గం)**

22. ఈ ప్రాజక్టు అమలుకు వివిధ సంస్థలు సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించి, ఆమోదించడానికి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో, దిగువన పెర్కొన్న వారితో ఒక సాంక్షనింగ్ కమిటీ (ఆమోదనా కార్యవర్గం) ఏర్పాటు చేయబడుతుంది:-

అ) సెక్రటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ – చైర్పర్సన్

ఆ) ఆర్ధిక సలహాదారు  - మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

ఇ) జాయింట్ సెక్రటరీ, మహిళా శిశు అభివృద్ధి శాఖ - మెంబరు

ఈ) జాయింట్ సెక్రటరీ, పాఠశాల విద్య & అక్షరాస్యత – మెంబరు

ఉ) జాయింట్ సెక్రటరీ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ  - మెంబరు

ఊ) డిప్యూటీ డైరెక్టర్ జెనరల్, కౌన్సిల్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ పీపుల్స్ యాక్షన్ అండ్ రూరల్ టెక్నాలజీ (కపార్ట్ ) – మెంబరు

ఎ) ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, రాష్ట్రీయ మహిళా కోశ్  (ఆర్.ఎం.కె.) - మెంబరు

ఏ) సలహాదారు, మైనారిటీ సంక్షేమ రంగం, ప్లానింగ్ కమిషన్ - మెంబరు

ఐ) మానేజింగ్  డైరెక్టర్, నేషనల్ మైనారిటీస్ డెవలప్మెంట్ & ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్.ఎం.డి.ఎఫ్.సి.)  - మెంబరు

ఒ) జాయింట్ సెక్రటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఈ పథకంతో వ్యవహరిస్తున్న)  - కన్వీనర్ మరియు మెంబరు

ప్రాజెక్టు అమలుచేసే సంస్థలను ఎంపిక చేయడానికి మంత్రిత్వ శాఖ సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ / యు.టి. ల యొక్క ప్రిన్సిపల్ సెక్రటరీని /  సెక్రటరీని ఆహ్వానించవచ్చు.

**నిధుల విడుదల**

23. సంస్థకు నేరుగా విడుదల చేయబడే మొత్తానికి సరిపడా బాండు, రెండు షూరిటీలతో బాటు సంస్థ ఇస్తే సరిపోతుంది. ఆమోదించిన ప్రాజెక్ట్ ప్రతిపాదన ఆధారంగా మంత్రిత్వ శాఖ ఆ సంస్థకు నిధులను ఈ విధంగా విడుదల చేస్తుంది.

**గ్రామం/ప్రాంతం లో నాయకత్వ వికాస శిక్షణ:**

**మొదటి ఇన్స్టాల్మెంట్:** ఆమోదించిన ప్రాజెక్టు ఖరీదులో 50 % శిక్షణా కార్యక్రమం మొదలయ్యేముందు విడుదల చేయడం జరుగుతుంది. శిక్షణా కార్యక్రమం నిర్వహించడానికి, ఎలవెన్స్ / విద్యార్థి వేతనం ఇవ్వడానికి ఈ నిధులు సరిపోయేలా సంస్థ చూసుకోవాలి.

**రెండవ ఇన్స్టాల్మెంట్:** శిక్షణా కార్యక్రమం సంతృప్తికరంగా పూర్తైనట్లుగా శిక్షణ పొందిన మహిళలలో కనీసం 75 % మంది మహిళలు సంతకం చేసి, సర్పంచ్ / ప్రాధాన్ వంటి స్థానిక పాలనా సంస్థ ప్రతినిధి, లేదా బ్లాక్ డెవలప్మెంట్ అధికారి, సబ్ డివిజినల్ అధికారి వంటి వారు కౌంటరు సంతకం చేసిన ధృవపత్రం మరియు యుటిలైజేషన్ సర్టిఫికేటు సమర్పించగానే ఆమోదించిన ప్రాజెక్టు ఖరీదులో 25 % విడుదల చేయబడుతుంది.

**మూడవ ఇన్స్టాల్మెంట్:** శిక్షణా కార్యక్రమం సంతృప్తికరంగా పూర్తైనట్లుగా శిక్షణ పొందిన మహిళలలో కనీసం 75 % మంది మహిళలు సంతకం చేసి, సర్పంచ్ / ప్రాధాన్ వంటి స్థానిక పాలనా సంస్థ ప్రతినిధి, లేదా బ్లాక్ డెవలప్మెంట్ అధికారి, సబ్ డివిజినల్ అధికారి వంటి వారు కౌంటరు సంతకం చేసిన ధృవపత్రం మరియు యుటిలైజేషన్ సర్టిఫికేటు సమర్పించగానే ఆమోదించిన ప్రాజెక్టు ఖరీదులో మిగిలిన 25% విడుదల చేయబడుతుంది. వర్క్ షాపుల కైన ఖర్చు ఈ మొత్తం లోనిది.

ఇదే పద్ధతిలో, పేరా 23 (అ) లో తెలిపిన విధంగా మిగిలిన డబ్బు కూడా సంబంధిత సంస్థకు విడుదల చేయబడుతుంది.

**ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్ఫర్**

24. బ్యాంకులు ఎలక్ట్రానిక్ ట్రాన్స్ఫర్ ద్వారా, ఆ సదుపాయం ఎక్కడ ఉంటే అక్కడ డబ్బును బదిలీ చేస్తాయి. ఈ-చెల్లింపు పదతిలో నేరుగా సంస్థ/శిక్షణా సంస్థ ల అక్కౌంట్లలోకి ఇ.సి.ఎస్., ఆర్.టి.జి.ఎస్., ఎన్.ఐ.ఎఫ్.టి. , టి.టి.ఎస్. సిస్టంల ద్వారా డబ్బు బదిలీ చెయ్యడానికి, ఆ ఎన్.జి.ఓ. పెయీ నుండి ఒక ఆథరైజేషన్ లెటరు, మొత్తాన్ని అందుకునే వారి పేరు, బ్యాంకు ఐ.ఎఫ్.సి. కోడ్ నంబరు, బ్యాంకు బ్రాంచి నంబరు, బ్యాంకు బ్రాంచి పేరు, బ్యాంకు బ్రాంచి చిరునామా వంటి ఎన్.జి.ఓ./శిక్షణా సంస్థ యొక్క ఈ - పేమెంట్ కు సంబంధించిన పూర్తి వివరాలతోబాటు అందజేయవలసి ఉంటుంది. అక్కౌంట్ నంబరు తప్పు పడకుండా ఉండేందుకు ఆథరైజేషన్ లెటరు మీద బ్యాంకు బ్రాంచి మేనేజరు కౌంటరు సంతకం పెట్టవలసి ఉంటుంది. ఆ సంవత్సరంలో అక్కౌంట్ నంబరు మారితే తప్పనుంచి, పూర్తి ఆర్థిక సంవత్సరానికి ఒకే ఆధారిజేషన్ లెటరు అవసరమౌతుంది. ఆథరైజేషన్ ప్రోఫార్మా ఎన్నెక్సర్ లో ఇవ్వబడింది.

**పారదర్శకత**

25 ప్రాజెక్టును అమలుచేసే సంస్థ, సంస్థ యొక్క ప్రధాన కార్యాలయం, ఫీల్డు ఆఫీసులు, లాండ్ లైన్ టెలిఫోను నంబర్లు, సిబ్బంది, గతంలో అంశత చేపట్టిన కార్యక్రమాలు వంటి పూర్తి వివరాలతో కూడిన వెబ్సైటును కలిగి ఉండాలి. ఈ పథకం కింద శిక్షణ పొందిన మహిళల పేర్లు, చిరునామా, ఫోను నంబర్లు వంటి వివరాలను, శిక్షణా కాలం తరువాత, నర్చరింగ్/హాండ్ హోల్డింగ్ కాలం లో తాము తమ జీవితాలను, పరిస్థితులను మార్చుకునేందుకు చేసిన ప్రయత్నాలను, పనులను గురించిన వివరాలు పొందుపరచిన వెబ్సైట్ తప్పనిసరిగా కలిగి ఉండాలి. ఈ సమాచారాన్ని మంత్రిత్వ శాఖకు అందచేయడం ఈ పథకంలో సోషియల్ (సామాజిక) ఆడిట్ జరపడానికి తోడ్పడే ముఖ్యమైన అంశం.
గ్రామాల్లో/స్థానికంగా జరిపే నాయకత్వ శిక్షణా కార్యక్రమాలకు, శిక్షణా సంస్థలలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలకు, ప్రశ్నోత్తరాల కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, తక్కువ నిడివి ఆడియో/వీడియో క్లిప్పులు వెబ్సైట్ లో ఉంచబడి, మంత్రిత్వ శాఖకు అందుబాటులో ఉండేలా సంస్థ చూడాలి.

**మూల్యాంకన**

26. నియమిత కాలాల్లో లేదా అవసరమైనప్పుడు ప్రభుత్వం నియమించిన ఒక బయటి ప్రొఫెషనల్ ఏజన్సీ ఈ ప్రాజెక్ట్ యొక్క ఇంపాక్ట్ ఎసెస్మెంట్ (ప్రభావాల మదింపు) మరియు మూల్యాంకన జరుపుతుంది. ఈ అధ్యయనాలు ప్రస్తుతం మంత్రిత్వ శాఖ యొక్క పరిశోధన/అధ్యయనాలు, మానిటరింగ్ & ఎవాల్యుయేషన్ పథకం కింద జరుపుతారు. ఈ పథకం అమలు చేసిన సంవత్సరం తరువాత ఈ పథకం అమలును సమీక్షిస్తారు.